ప్రజాశక్తి
సోమవారం 18 ఆగస్టు 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



నెల్లూరు తరలిన సిపిఐ శ్రేణులు

ప్రజాశక్తి-కందుకూరు

నెల్లూరు నగరంలో ఆదివారం ప్రారంభమైన సిపిఐ జిల్లా మహాసభలకు కందుకూరు నియోజకవర్గం నుండి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బీసరేష్ బాబు ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.కందుకూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయం నుండి బస్సులో బయలుదేరిన సిపిఐ నాయకులు కార్యకర్తలకు జండా ఊపి సిపిఐ జాతీయ నాయకులు రావుల వెంకయ్య ర్యాలీని ప్రారంభించారు. ఆనందమోహన్ ,నత్త రామారావు, దుర్గాప్రసాద్ ,ఉప్పుటూరి మాధవరావు ,వలేటి కల్యన, రింగా బత్తిన మాధురి ,కోటేశ్వరరావు, చంద్ర మహేష్ ఉన్నారు.

కరేడులో ఉత్కంఠ.. ఉద్రిక్తత..!

కరేడు భూసేకరణ వ్యతిరేక ఉద్యమం నేటితో 50 రోజులు పూర్తి చేసుకుంది. నేడు 'చలో కరేడు'కు రైతు సంఘాలు, ప్రజా సంఘాలు, పిలుపు నిచ్చాయి. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం నుంచి కరేడు ప్రాంతంలో ఉత్కంఠ.. ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో రైతులను కలుసుకొని సభ నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. సభకు ఎలాంటి అనుమతులు లేవని.. ఎవరు వచ్చినా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. యాక్ట్ 30తోపాటు 144 సెక్షన్ అమల్లోకి తెచ్చారు... కరేడు గ్రామానికి వెళ్లే మూడు ప్రధాన రహదారులను దిగ్బంధించారు. బయటి వ్యక్తులను ఎవరిని లోనికి అనుమతించడం లేదు.. సభ నిర్వహిస్తామని, ప్రభుత్వం, పోలీసులు సహకరించాలని కరేడు రైతులు, గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.. జిల్లా వ్యాపితంగా పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు, కరేడు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన అందరిలో కనిపిస్తోంది.

- గ్రామాన్ని దిగ్బంధించిన పోలీసులు
- మూడుదారులు మూసివేత
- యాక్ట్ 30. 144 సెక్షన్ అమలు
- ఇద్దరు నేతల అరెస్ట్
- భారీగా పోలీసు బందోబస్త్
- సభకు అనుమతి లేదు..
- పోలీసులు హెచ్చరికలు
- ప్రభుత్వం సహకరించాలి : గ్రామస్తులు ,రైతులు
- నేటికి 50 రోజుల కరేడు ఉద్యమం

జాతీయ రహదారి నుంచి కరేడు వెళ్లే ర్యాంపు వద్ద బారికేడ్లు పెట్టిన దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కరేడులో తమ భూములు ఇండోసోల్ పరిశ్రమకు ఇవ్వమని, ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమైని రైతులు, ప్రజలు తెగేసి చెబుతున్నారు. ప్రభుత్వం భూ సేకరణ నోటిఫికేషన్ ఇచ్చినప్పటి నుంచి ఇక్కడ ఉద్యమం సాగుతోంది. పేదల ఇళ్ల, పచ్చని పొలాల భూసేకరణలో ఉన్నాయి. జూన్ 29వ తేదీ నుంచి కరేడు రైతులు, ప్రజలు గ్రామ ఉద్యమాన్ని ప్రారంభించారు. జాతీయ రహదారిపైకి వచ్చి తమ నిరసన తెలపడంతో బయట ప్రపంచానికి కరేడు రైతుల కష్టాలు కనిపించాయి. నేటితో ఈ ఉద్యమానికి 50 రోజులు నిండాయి. సిపిఎం, సిపిఐ, వైసిపి, కాంగ్రెస్, 10 వాపమక్షపార్టీలు, ప్రజా సంఘాలు, రైతు సంఘాలు ఉద్యమానికి మద్దతుగా నిలబడ్డాయి. కందుకూరు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు, టిడిపి నాయకత్వం ఇండోసోల్ కంపెనీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. రైతులు, గ్రామస్తుల మధ్య చిచ్చుపెట్టడానికి కుయుక్తులు పన్నుతున్నారు. ప్రజలంతా భూములు ఇవ్వడానికి సిద్ధమవ్వారనే భ్రమ కల్పిస్తున్నారు. కరేడు ప్రాంతంలోనైతే కొద్ది మంది టిడిపికి చెందిన వ్యక్తులు తమ భూములు ఇవ్వడానికి సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. దీనిని బూతద్దంలో పెట్టి రైతులంతా భూములు ఇస్తున్నారంటూ ప్రభుత్వం, ఇండోసోల్ కంపెనీ ప్రచారం చేసుకుంటోంది. ఇందులో ఏమాత్రం నిజం లేదని చెప్పడానికి నేడు రైతుల సంఘాలు 'ఛలో కరేడు'కు పిలుపునిచ్చాయి. గ్రామంలోని శివాలయం వద్ద రైతులతో మాట్లాడి, సభ నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. కరేడు గ్రామ ప్రజలతోపాటు, రైతులు పెద్ద ఎత్తున ఈ సభలో పాల్గొననున్నారు. వీరికి సంఘీభావంగా జిల్లా వ్యాపితంగా రైతులు, ప్రజలు మద్దతు ఇవ్వడానికి కరేడుకు వస్తున్నారు.

కరేడులో ఉత్కంఠ..ఉద్రికత్త...!
ఇద్దరు నేతల అరెస్ట్

నేడు 'చలో కరేడు ' నేపథ్యంలో కరేడు ప్రాంతంలో తీవ్ర ఉత్కంఠ నెలకుంది. ఈ కార్యక్రమాన్ని విచ్ఛన్నం చేయడానికి ప్రభుత్వం, పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. సభ నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు లేవని, బయట వ్యక్తులు ఎవరు వచ్చినా చర్యలు తీసుకుంటామని కందుకూరు డిఎస్పి ప్రకటన విడుదల చేశారు. 144 సెక్షన్, యాక్ట్ 30 అమల్లో పెట్టారు. కరేడు గ్రామానికి వెళ్లే దారులన్నీ మూసివేశారు. పోలీసు పికెట్ ఏర్పాటు చేసి తనఖీలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులను మాత్రమే అనుమతిస్తున్నారు. 1. జాతీయ రహదారి- కరేడు ర్యాంపు , 2. అలగాయపాలెం- కరేడు , 3 ఉలవపాడు - కరేడు రోడ్డుపై భారీ గేట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే 100 మంది పోలీసులను గ్రామంలో బందోబస్తు కోసం నియ మించారు. సోమవారం ఉదయం మరింత ఎక్కువ మంది పోలీసులను రంగంలోకి దించేలా చూస్తున్నారు. ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్యను ఉవలపాడులో అరెస్ట్ చేశారు. స్థానిక సిపిఎం నాయకులు జివిబి కుమారను శింగరాయకొండ వెళ్లి అరెస్ట్ చేశారు. ఎక్కడక్కడే రైతు సంఘాల నాయకులు, అరెస్ట్ చేయడానికి పోలీసులు చూస్తున్నారు. ఎలాగైనా కరేడు వెళ్లి రైతులకు సంఘీభావం తెలపడానికి పెద్ద ఎత్తుల రైతులు, ప్రజలు కరేడు కదులుతున్నారు

గంజాయి స్మగ్లర్ అరెస్ట్

రెండు రౌండ్లు కాల్పులు జరిపిన పోలీసులు - ఈగల్ కానిస్టేబుల్‌కు గాయాలు

గాయపడ్డ కానిస్టేబుల్‌ను పరామర్శిస్తున్న ఈగల్ ఐజి రవికృష్ణ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ఎస్‌విజిఎస్ కళాశాల సమీపంలో ఆదివారం, పోలీసులు, ఈగల్ సెల్ సిబ్బంది సినీ ఫక్కీలో గంజాయి స్మగ్లర్‌ను అరెస్టు చేశారు. రాజమండ్రిలోని కృష్ణనగర్‌కు చెందిన బీరక ప్రకాష్ అలియాస్ సూర్య ప్రకాష్ అనే వ్యక్తి గంజాయి స్మగ్లర్. ఆతను నెల్లూరులో గంజాయి విక్రయించేవారికి 22 కేజీల సరుకును అందజేసేందుకు ఆదివారం వస్తున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. ఈ నేపథ్యంలో స్మగ్లర్‌ను అరెస్టుచేసేందుకు బాలా జీనగర్ పోలీసులు, ఈగల్ సెల్ సిబ్బంది మినీ బైపాస్ రోడ్డు ప్రాంతంలోని ఎస్‌విజిఎస్ కళాశాల ప్రాంతంలో సిద్ధంగా ఉన్నారు. హైవేపై పోలీసులను గుర్తించిన స్మగ్లర్ పోలీసులపైకి కారును నడపడంతో ఈగల్ పోలీసు కానిస్టేబుల్ ఫిరోజ్ గాయపడ్డారు. ఈ నేపథ్యంలో బాలాజీనగర్ పోలీసు స్టేషన్ సిఐ కె.సాంబశివరావు పోలీసు సిబ్బంది స్మగ్లర్‌పై రెండు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ సమాచారం తెలుసుకున్న ఈగల్ సెల్ ఐజి ఆకె రవికృష్ణ నెల్లూరు చేరుకున్నారు. ఎస్పి జి.కృష్ణకాంత్, అడిషనల్ ఎస్పి సిహెచ్ సౌజన్య ,నగర డిఎస్పి పి.సింధుప్రియతో కలిసి ఘటనా స్థలానికి వెళ్లారు. స్మగ్లర్ పై పోలీసులు కాల్పులు ఎందుకు జరపాల్సి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈగల్ సెల్ ఐజి రవికృష్ణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఈగల్ సెల్ ఏర్పాటు చేసిందన్నారు. రాజమండ్రి కృష్ణనగర్ ప్రాంతానికి చెందిన బీరక ప్రకాష్ అలియాస్ సూర్య ప్రకాష్ నగరంలో సరుకును అందజేసేందుకు వస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అప్రమత్తం య్యారన్నారు. వారిని గమనించిన స్మగ్లర్ పోలీసులపైకి కారును వేగంగా నడపడంతో ఈగల్ పోలీసు కానిస్టేబుల్ ఫిరోజ్ గాయపడ్డారన్నారు. దీంతో బాలాజీనగర్ పోలీసు స్టేషన్ సిఐ కె. సాంబశివరావు పోలీసు సిబ్బంది ప్రాణ రక్షణార్థం స్మగ్లర్‌పై రెండు రౌండ్లు కాల్పులు జరపాల్సి వచ్చిందన్నారు. అయినప్పటికీ స్మగ్లర్ తప్పించుని వెళ్లేందుకు విశ్వప్రయత్నాలు చేసినప్పటికీ పోలీసులు వెంబడించి స్మగ్లర్‌ను అదుపులోకి తీసు కున్నారన్నారు. సమావేశం అనంతరం ఈగెల్ సెల్ ఐజిపి , ఎస్పి, ఎ ఎస్పి గాయపడి జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న ఈగెల్ సెల్ విభాగం కానిస్టేబుల్ ఫిరోజ్‌ను పరామర్శించారు.

నిరుద్యోగ సమస్యపై పోరాటం

డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

మాట్లాడుతున్న జి రామన్న

ప్రజాశక్తి-నెల్లూరు

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పోరాడే ఏకైక సంఘం డివైఎఫ్ఐ అని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న పేర్కొన్నారు. ఆదివారం డివైఎఫ్ఐ నగర 21వ మహాసభ మైపాడు గేట్ వద్ద , బంగ్లాతోట సెంటర్ ప్రాంతంలోని ఎస్‌వి రత్నం భవన్‌లో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న, జిల్లా కార్యదర్శి ఎం.వి. రమణ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ప్రారంభ కార్యక్రమంగా డివైఎఫ్ఐ పతాకాన్ని నగర అధ్యక్షులు ఉడత ప్రసాద్ ఆవిష్కరించారు. రాష్ట్ర కార్యదర్శి జి. రామన్న మాట్లాడుతూ, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పోరాడే ఏకైక సంఘం డివైఎఫ్ఐ అని, రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం పెరుగుతుండటం యువత పోషక నాశనానికి దారితీస్తుందన్నారు. నెల్లూరు జిల్లాలో డివైఎఫ్ఐ ఘనమైన చరిత్ర కలిగి ఉందని, రౌడీయిజం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడిన సంఘటిత శక్తిగా నిలిచిందన్నారు. జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ, జిల్లాలో నిరుద్యోగం పెరుగుతుండటంతో యువత మత్తుకు బానిసై రౌడీలుగా మారిపోతోందని, వెంటనే పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలనీ, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎనిక్నక

మహా సభలో నగర డివైఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. 21 మందితో కూడిన కమిటీలో తిరుపతి జగదీష్, బీపీ నరసింహ అధ్యక్ష కార్యద ర్శులుగా, ఎస్. శేఖర్ ట్రెజరర్‌గా, జి. సురేంద్ర సహాయ కార్యదర్శిగా, ఈ. రాజేష్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

డివైఎఫ్ఐ, సిఐటియు, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, ఆవాజ్ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

దొంగ ఓట్లతో గద్దెనెక్కిన

మోడి రాజీనామా చేయాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :దొంగ ఓట్ల తో గెద్దెనెక్కిన నరేంద్ర మోడీ వెంటనే పదవికి రాజీనామా చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఐ నెల్లూరు జిల్లా 26వ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ 60 లక్షల దొంగ ఓట్లతో 60 సీట్లు సాధించిన బిజెపికి పాలించే అధికారం లేదన్నారు. దొంగ ఓట్లతో గద్దెనెక్కిన ఎన్‌డిఎ ప్రభుత్వం వెంటనే పదవులకు రాజీనామా చేయాలని రామకష్ణ డిమాండ్ చేశారు. ఈ విషయంపై పార్లమెంటులో ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్న పాలకుల తీరు చూస్తుంటే అర్థమవ ుతుందన్నారు. సుప్రీంకోర్టు చేసిన సూచనల ప్రకారం ఎలక్షన్ కమిషన్ పాటిచాలని నిజంగా పోలైనఓట్లు ఎన్ని కౌంటింగ్ లో వచ్చిన ఓట్లు ఎన్ని అనే విషయాన్ని ఎలక్షన్ కమిషన్ స్పష్టం చేయాలని రామకష్ణ కోరారు. ఈ విషయంపై ప్రతిపక్ష పార్టీల నాయకత్వంలో చేస్తున్న పోరాటానికి కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సూపర్ సెక్స్ పథకాలు అమలు విషయంలో ముఖ్యంగా నిన్నటి రోజున ప్రభుత్వం ప్రారంభించిన మహిళలకు ఆర్‌టిసి ఉచిత ప్రయాణం విషయాన్ని సిపిఐ స్వాగతి స్తుందన్నారు. ఈ పథకం పూర్తిస్థాయిలో అమలైయిందుకు అవసరమైన 3000 బస్సులను వెంటనే కొనుగోలు చేయాలని, సిబ్బందిని నియమిం చాలన్నారు. ఇటీవల నెల్లూరు జిల్లాలో మహిళ శాసనసభ్యురాలి పై మాజీ ఎంఎల్ఎ చేసిన నవ్యాఖ్యలుసరికాదన్నారు. జిల్లా విభజనలో సర్వేపల్లి నియోజకవర్గాన్ని గూడూరు జిల్లాలో కలపటం సరికాదని, దీనివలన నెల్లూరు జిల్లాలో పూర్తిగా పారిశ్రామిక రంగం కనుమరుగవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్వేపల్లి నియోజకవర్గాన్ని నెల్లూరులో కొనసాగించాలన్నారు. సిపిఐ జాతీయ నాయకులు, రైతు సంఘం జాతీయ కార్యదర్శి రావుల వెంకయ్య, నెల్లూరు జిల్లా ఇన్‌చార్జ్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడారు. .ఈ సభకు సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య అధ్యక్షత వహించగా సిపిఐ సీనియర్ నాయకులు పముజుల దశరథ రామయ్య,వీ రామరాజు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మాలకొండయ్య, నగర కార్యదర్శి అరిగెల సాయి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, మహిళా సంఘం నాయకులు వినోదమ్మ, మహేశ్వరమ్మ, శిరీష, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మున్నా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్ ఏఐటీసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు .తొలిత జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గల మహబూబ్ ఖాన్ పార్క్ నుండి భారీ ప్రదర్శన పెద్ద బజారు, చాపల మార్కెట్, మీదుగా కోటమిట్టలోని షాదీ మంజిల్ వరకు సాగింది.

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నెల్లూరు : శ్రీ యోగ అసోసియేషన్ ఆఫ్ నెల్లూరు జిల్లా వారి ఆధ్వర్యంలో నెల్లూరులోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో ఆదివారం జరిగిన నెల్లూరు జిల్లాస్థాయి యోగా పోటీలలో పొదలకూరు రోడ్డు లోని ఎన్ సి సి కాలనీలోని ఓవెల్ విన్నలైట్ పాఠశాల విద్యార్థులు, యోగ ఉపాధ్యా యురాలు పాల్గొన్నారు. ఈ పోటీలలో 08 ఏళ్ల నుండి 10 సంవత్సరాల కేటగిరిలో ఓవెల్ విన్నలైట్ పాఠ శాలలో 4 వ తరగతి విద్యార్థి కొమర నందన్ కష్ణ జిల్లా స్థాయిలో నాలుగవ స్థానాన్ని పొందారు. 4 వ తరగతి విద్యార్థిని ఎస్‌కె నిస్సి కాల్వేరీ 6 స్థానాన్ని, 25 నుండి 30 సంవత్సరాల కేటగిరిలో ఓవెల్ విన్నలైట్ పాఠశాల యోగా ఉపాధ్యాయురాలైన డి సాయి లీల పావనిజిల్లా స్థాయిలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఓవెల్ విద్యాసంస్థల చైర్మన్ ఆర్ వేణు విద్యార్థులను, పాఠశాల ప్రిన్సిపాల్ జగన్నాథ లక్ష్మి గారిని అభినందించారు. ప్రిన్సిపాల్ జగన్నాథ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్న ఓవెల్ విద్యాసంస్థల సీఈఓ అర్ ప్రమీలకు, జి.ఎం మహదేవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కరపత్రాలు పంపిణీ

వలేటివారిపాలెం: మండలంలోని కొండారెడ్డి పల్లె లో వైసిపి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టారు .మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు లక్ష్మీనరసింహం, నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు నలమోతు చంద్రమౌళి, నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షులు తుళ్లూరి ఆదిలక్ష్మి,గుత్తా గోపి,ఇరపని అంజయ్య, చప్పిడి రాధాకష్ణ, అరేటి మాధవ, పులి నరసింహ రావు, రామారావు, పులి మాల్యాద్రి ,పులి శ్రీను ,నాగులు ,మనోహర్ ఎం లక్ష్మీనరసింహ ,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రీ జ్వాలాముఖి ఆలయ చైర్‌పర్సన్‌గా

నేడు రాజేశ్వరి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని వరిగొండ దేవలాలమిట్ట ప్రాంతంలోని శ్రీ జ్వాలాముఖి అమ్మవారి ఆలయ చైర్ పర్సన్ గా టిడిపి సీనియర్ నాయకులు, సొసైటీ మాజీ ఛైర్మన్ కోడూరు శ్రీనివాసులు రెడ్డి (చినబాబి రెడ్డి) సతీమణి రాజేశ్వరి నియమితులైన విషయం విధితమే. ఈ నేపథ్యంలో నేడు రాజేశ్వరి చైర్ పర్సన్ గా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడి యా సమావేశంలో మాట్లాడారు. చిత్తశుద్ధితో పనిచేసి శ్రీ జ్వాలా ముఖి అమ్మవారి ఆలయ అభివద్ధి కోసం కషి చేస్తానని రాజేశ్వరి పే ర్కొన్నారు. భక్తులు, దాతల సహకారంతో శ్రీ జ్వాలాము ఖి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాల అభివద్ధికి ధర్మ కర్తల మండలి కషి చేస్తుందని ఆమె తెలిపారు.చైర్‌పర్సన్‌గా తనకు అవకాశం కల్పించిన ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రాజేశ్వరి కతజ్ఞతలు తెలిపారు. త న ప్రమాణ స్వీకార మహోత్సవంలో భక్తులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయ అర్చకులు, ప్రజలు పాల్గొన్నారు.



కోడూరు రాజేశ్వరి

'చలో కరేడు'కు ప్రభుత్వం సహకరించాలి

కరేడు రైతుల జాయింట్ యాక్షన్ కమిటీ

ప్రజాశక్తి -ఉలవపాడు :ఉలవపాడు మండలం, కరేడు గ్రామ ప్రాంతంలో ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా రైతులు, ప్రజలు, మత్స్యకారులు శాంతియుతంగా తమ నిరసన గళాన్ని ప్రజలు విని పిస్తున్నా ప్రభుత్వం, పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ధోరణిలో అశాంతిని నెలకొల్పుతున్నారని కరేడు రైతుల జాయింట్ యాక్షన్ కమిటీ, రైతు సంఘాల సమన్వయ సమితి, ప్రజా సంఘాలు ఆరోపించాయి. ఈ మేరకు ఆదివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశాయి. ఇండోసోల్ కంపెనీకి సిరులు పండే పంట పొలాలను ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ కరేడులో ఈ ఏడాది జూన్ 29వ తేదీ నుంచి రైతులు, గ్రామ ప్రజలు ఉద్యమ బాట పట్టారు. తమ గ్రామంలోని పంట పొలాలలను ఒక్క సెంటు కూడా ఇచ్చేది లేదని, తమ గ్రామాన్ని ఖాళీ చేసేది లేదని ముక్తకంఠంతో జులై 4న జరిగిన గ్రామసభలో ప్రభుత్వానికి తమ వాదన వినిపించి తీర్మానం చేశారు. అయినా మొండిగా ప్రభుత్వం బుజ్జగింపులు, బెదిరింపుల ద్వారా రైతులని గ్రామస్తులను లొంగదీసే ప్రయత్నాలు చేస్తూనే ఉంది. రైతులు జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో పోరాడుతున్నారు. వారికి మద్దతుగా రైతు సంఘాలు, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు అండగా పోరాడుతున్నాయి. శాంతియుతంగా తమ నిరసన గళాన్ని ప్రజలు వినిపిస్తున్నా ప్రభుత్వం, పోలీసులు శాంతిభద్రతలు విఘాతం కలిగించే ధోరణిలో వారు ప్రయత్నం చేస్తూ గ్రామంలో అశాంతిని నెలకొల్పుతున్నారు. ఈ నేపథ్యంలో నేడు అఖిలపక్ష రైతు సంఘాలు చలో కరేడు పిలుపునిచ్చాయి. దీన్ని భగ్నం చేసేందుకు రైతు సంఘాలు వేసిన వాల్ పోస్టర్లను చించి వేయడమే కాక.. వాటిని అంటించిన గిరిజనులని అరెస్టు చేయడం.. గ్రామంలో పోలీస్ 30 యాక్టు, 144 సెక్షన్ విధించారు. గ్రామంలో ఎటువంటి సభలు సమావేశాలు జరపకూడదంటూ కందుకూర్ డిఎస్‌పి ప్రెస్‌మీట్‌లో చెప్పడం విడ్డూరంగా ఉంది. గ్రామంలో భూములు ఇస్తామన్న రైతులు మీద గ్రామస్తులు దాడులు చేస్తున్నారని డిఎస్‌ఫి చెప్పడం పెద్ద అబద్ధం. పోలీసులే కుటుంబ తగాదాన్ని హత్యాయత్నంగా కేసు నమోదు చేసి ప్రజల ఆగ్రహంతో హత్యా ప్రయత్నం సెక్షన్ని తీసివేశారు. వాస్తవాలన్నీ ప్రజలకు తెలుసు.. పోలీసులకు తెలుసు, అయినా ఇటువంటి ప్రకటనల ద్వారా పోలీసులు తమ స్థాయిని తామే మరిచినట్లుంది. ఇప్పటివరకు ఒక్క ఘటన కూడా జరగకుండా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను ఇటువంటి అబద్దాలతో అవమానించడం మంచిది కాదు. ఈ ఉద్యమానికి మద్దతు పలుకుతున్న వామ పక్ష పార్టీల నాయ కులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు కరేడు రైతుల జాయింట్ యాక్షన్ కమిటీ పేర్కొంది. నేడు జరిగే చలో కరేడు కార్యక్రమానికి ఎటువంటి ఇబ్బందులు కలుగజేయకుండా పోలీసులు సహకరించాలని కరేడు గ్రామ ప్రజలు, రైతులు, రైతు సంఘాల సమన్వయ సమితి, ప్రజా సంఘాలు విజ్ఞప్తి చేశాయి.

రైతులకు భరోసా కల్పిచేందుకు 'చలో కరేడు'

ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-నెల్లూరు :కరేడు ప్రాంతంలో 3 పంటలు పండుతున్న పచ్చటి భూములను అభివృద్ధి పేరుతో ఇండోసోల్ కంపెనీ స్థాపించేందుకు రైతుల నుంచి బలవంతంగా భూసేకరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పి.శ్రీరాములు విమర్శించారు. ఆదివారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లోని ఏపి రైతు సంఘం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరేడు ప్రాంతాన్ని సందర్శించేందుకు వెళ్తున్న రైతు సంఘాల ప్రతినిధులను అనుమతించాలని, ఆ ప్రాంతాన్ని పరిశీలించేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఆఅ ప్రాంత రైతాంగానికి మనోధైర్యం నింపేందుకు రైతు సంఘాలు ప్రయత్నం చేస్తున్నాయే కాని రెచ్చగొట్టే విధంగా వ్యవహరించేందుకు ప్రయత్నించడం లేదన్నారు. డిఎస్‌పి మాటలు అసంబద్ధంగా ఉన్నాయన్నారు. ఎపి రైతు సంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్, రాంబాబులు మాట్లాడుతూ కరేడు ప్రాంతం రాష్ట్రంలోనే ఒక పోరాట క్షేత్రంగా గుర్తింపు పొందిన గ్రామమన్నారు. ప్రభుత్వం పచ్చటి పోలాలను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు.

మీడియాతో మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

కొనసాగుతున్న నేతల అరెస్టులు

ప్రజాశక్తి -కందుకూరు

చలో కరేడు ఉద్యమంపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. నేడు రైతు సంఘాల సమన్వయ కమిటీ చలో కరేడు నిర్వహించడానికి పిలుపునిచ్చింది. దీనిని అడ్డుకోవడానికి పోలీసు యంత్రాంగం నాయకులను అరెస్ట్‌లు చేయడానికి పూనుకుంది.ఇండో సోల్ కంపెనీ ఏర్పాటుకు ప్రభుత్వం బలవంతంగా రైతుల నుంచి భూములు లాక్కోవడానికి ప్రయత్నిస్తుంది. దీనిని అక్కడ ప్రజలు, రైతులు వ్యతిరేకిస్తున్నారు. దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భూసేకరణ వ్యతిరేక ఉద్యమం నడుస్తున్న నేపథ్యంలో వామపక్ష పార్టీలతో పాటు ప్రజా సంఘాలు కరేడు భూసేకరణ ఉద్యమానికి మద్దతు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో 18వ తేదీ చలో కరేడు కార్యక్రమాన్ని నిర్వహించడానికి పిలుప నివ్వడంతో పోలీసులు కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి అరెస్టుల పర్వనికి తెరతీశారు. నెల్లూరు జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య ,ఉలవపాడు సిపిఎం కార్యదర్శి జివిబి కుమార్ ను పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. మూలి వెంగయ్య ఉలవపాడు లో ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జి వి బి కుమార్ శింగరాయకొండ లో ఉండగా పోలీసులు పట్టుకున్నారు. వెంకయ్య, జవిబి కుమారులను కందుకూరు పట్టణ పిఎస్‌కు తరలించారు. చలో కరేడు కార్యక్రమం జరగకుండా పోలీసులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కార్యక్రమాన్ని నిర్వహిస్తే అరెస్టులు చేస్తాం.. కేసులు పెడతామని పాత్రికేయుల సమావేశంలో బెదిరిస్తున్నారు. అయితే ఆరు నూరైనా చలో కరేడు కార్యక్రమాన్ని నిర్వహించి తీరుతామని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు.

సిపిఎం నేతల హౌస్ అరెస్ట్

శింగరాయకొండలో సిపిఎం నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్‌లో వుంచారు.కరేడు ఉద్యమాన్ని అణ చడానికి పోలీసులు రకరకాల ప్రయత్నాలు చేస్తు న్నారు. శింగరాయకొండ సిఐటియు కార్యాల యంలో ఉన్న సిపిఎం గుడ్లూరు కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ,వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు దువ్వూరి జాన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

హౌస్ అరెస్ట్ అయిన సిపిఎం నాయకులు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : జెవివి

ప్రజాశక్తి-నెల్లూరు :మాదక ద్రవ్యాల రహిత సమాజాన్ని నెలకొల్పేందుకు కృషి చేయాలని జెవివి నాయకులు పేర్కొన్నారు. స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం జన విజ్ఞాన వేదిక 18వ నగర కమిటీ మహాసభ నిర్వహించారు. ఈ మహాసభకు ఏ.విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. కషారెడ్డి జెవివి ప్రచార ఉద్యమాలను గురించి వివరించారు. జెవివి కార్యదర్శి డాక్టరు కె.శ్రీనునాయక్ గడిచిన రెండు సంవత్సరాల కాలంలో నిర్వహించిన కార్యక్రమాలు, జె.వి.వి నిర్మాణంపై సమీక్షించారు. అనంతరం జె.వి.వి కోశాధికారి కష్ణ ఆర్థిక నివేదిక అందించారు. ఏ.సీ యస్.ఆర్.మెడికల్ కళాశాల ప్రొఫెసర్, జెవివి రాష్ట్ర నాయకులు డాక్టర్ యస్.కె.కాలేషా "మాధక ద్రవ్యాల రహిత సమాజం" ఆవశ్యకత గురించి సదస్సులో వివరించారు.

మాట్లాడుతున్న జెవివి నాయకులు

జెవివి నగర నూతన కమిటీ ఎన్నిక

మహాసభ అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. గౌరవ అధ్యక్షులు గా డాక్టర్ యం.డి. రఫీ , నూతన కమిటీకి అధ్యక్ష,కార్యదర్శులు వీ. మోహన్ రెడ్డి, సీ.హెచ్. కష్ణ, కోశాధికారిగా టీ. కిషోర్‌ల తోపాటు మరో 20 మందితో నూతన కమిటీ ఏర్పడింది. ఈ కార్యక్రమంలో జిల్లానాయకులు యం.వి.చలపతి, విద్యాచరణ్,మాదాల రాము, డాక్టర్ రఫీ, డాక్టర్ ఖాదర్ భాష, చలం చెట్ల భాస్కర్ రెడ్డి ఉన్నారు.

'ప్రకాశం' విద్యార్థుల క్షేత్ర పర్యటన

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు శ్రీశైలానికి పరిశ్రమ దర్శనకు ఆదివారం వెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్‌లో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. శ్రీశైలం హైడల్ ప్లాంట్ జెన్‌కో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ చంద్రశేఖర్ సూచనలతో, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, టెక్నీషియన్ ఫిరోజ్ ఆధ్వర్యంలో విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను ప్రత్యక్షంగా వీక్షించి, టర్బైన్‌ల గర్జనలు, నియంత్రణ గదుల ఆధునిక పరికరాలు తమలో విపరీతమైన ఆసక్తిని కలిగించాయని విద్యార్థులు తెలిపారు. అనంతరం మల్లికార్జున స్వామి, బ్రహ్మారాంబిక అమ్మవారిని దర్శించుకోవడం ఆధ్యాత్మిక స్ఫూర్తిని అందించిందని చెప్పారు. కళాశాల కరస్పాండెంట్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మా సంస్థలో పుస్తక పాఠాలతో పాటు ప్రత్యక్ష అనుభవానికి ప్రాధాన్యం ఇస్తున్నా మన్నారు..ప్రిన్సిపాల్ డా. సీ.హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా విద్యుత్ సంస్థల్లో నియామకాలు చేపట్టబోతుందన్నారు. విద్యార్థులకు వైస్ ప్రిన్సిపాల్ వి.హరి బాబు, అకడమిక్ ఇన్‌చార్జ్ ఎస్.ఎన్. మీరవలి, విభాగాధిపతి డా. మీరా షరీఫ్, అధ్యాపకులు డాక్టర్ షేక్ ఆరీఫ్, మస్తాన్ రూప, పి.ఏడుకొండలు, ఐ.శ్రీదేవి, షేక్ మస్తాన్ వలి, చందన అండగా నిలిచారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ అంబేద్కర్ భవన్లో ఆదివారం చాగణం లలితమ్మ, భాస్కరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఎం. కృష్ణ గల్ల మాట్లాడుతూ ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని తెలిపారు. 220 మంది కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారని అవసరమైన వారికి మందులు పంపిణీ చేశామన్నారు. 60మందికి కంటి అద్దాలు అవసరమని గుర్తించామని వారికి అద్దాలు పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి తిరుపతి శ్రీ వెంకటేశ్వర అరవింద్ నేత్రాలయ వారిచే ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ఆరు నెలలుగా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందని దానిని నిర్వహిస్తున్న చాగణం గౌరీశంకర్‌కు ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో సేవారత్న గండికోట సుధీర్‌కుమార్, నేత్రాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : దాదాపు వందేళ్ల చరిత్ర కలిగిన కామాక్షితాయి మల్లేశ్వర స్వామి ఆలయ చైర్మన్‌గా తాళ్లూరి భాస్కర్ నాయుడు ఎన్నికవ్వడం ఆయన చేసుకున్న పూర్వజన్మ సుకృతం అని ఎంఎల్ఏ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేటలో ఉన్న శ్రీ కామాక్షితాయి మల్లేశ్వర స్వామి ఆలయంలో జరిగిన చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంఎల్ఏ ప్రశాంతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఆలయ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ నాయుడు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలో ఏర్పాట్లను సక్రమంగా చేయాలని సూచించారు. ఆలయ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి భాస్కర్ నాయుడు అని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర చౌదరి, కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏకోళ్లు పవన్ రెడ్డి, చెంచుకిశోర్ బాబు, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం తుపాన్ నగర్‌లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలకు నెలకు సరిపడా నిత్య వసర వస్తువులు, బియ్యం, పోస్టాఫీసులో ప్రతినెలా రూ.1000 జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, సంస్థ సీనియర్ సభ్యులు ఎవిఎస్ ప్రసాద రావు, షేక్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ సీనియర్ సభ్యులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఏ ఆధారం లేని కుటుంబాల్లోని పిల్లలను సంయుక్త సేవాసంస్థ దత్తత తీసుకొని పిల్లలు వారి సంరక్షకుల వద్దనే ఉంచి ప్రతినెల వారి జీవన భృతికై నిత్యావసర వస్తువులు బియ్యం అందజేయడమే కాకుండా, పిల్లల భవిష్యత్తు అవసరాలకు ప్రతి నెలా పోస్టాఫీసులో రూ.1000 నగదును జమ చేస్తున్న దాతలు డాక్టర్ బి రాజేంద్ర ప్రసాద్ - రాధ, డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి, డాక్టర్ పార్థసారధి రాజు - డాక్టర్ ఉషారాణి, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ కె వంశీ కుమార్ - డాక్టర్ టి మాధవి లత, డాక్టర్ బి సుబ్బారెడ్డి - డాక్టర్ పి పద్మ, పచ్చి పులుసు వేదవ్యాస్, ఎం నితిన్ కుమార్ - నిఖిల లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఎల్లవేళలా సహకారం అందించాలని కోరారు. వారికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ పి శ్రీధర్, డాక్టర్ పి శివప్రసాద్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

'మస్జిదే బిలాల్' మసీదు పరిచయం

ప్రజాశక్తి-కావలి : జమాతే ఇస్లామీ హింద్, కావలి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట దాకా ముసునూరులోని "మస్జిదే బిలాల్" మసీదు పరిచయ కార్యక్రమం, సుందర సమాజ స్థాపనపై చర్చ గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ ప్రముఖులు చాకలకొండ శారద ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చెన్నా వెంకట రమణయ్య, మధు, లలిత, సుకన్య రవి, ఎను పాలం, రాజేష్, సాయి ప్రసాద్, సాయి దేవ తదితరులు పాల్గొన్నారు. జమాతే ఇస్లామీ సభ్యులు మహమ్మద్ ముస్తాం సయ్యద్ జిలాని, షేక్ వాండ్ బాషా, సయ్యద్ ఆబిద్, మెహబూబ్ భాషా, షేక్ నూర్జహాన్, ఫాతిమా, మొహమ్మద్ ఖాజా మొహమ్మద్, కార్యకర్తలు హబీబా, షఖీలా, సమద్, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుందర సమాజ స్థాపనపై పలువురు మాట్లాడారు.

18న పెన్షనర్స్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలి తాలూకా రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెన్షనర్స్ భవన్‌లో సోమవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు పెన్షనర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకుల రమణయ్య ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 2024-25 ఆర్థిక సంవత్సరం ఆడిట్ రిపోర్టు, గత సర్వసభ్య సమావేశం నుండి ఇప్పటి వరకు ఆర్థిక నివేదిక, సంఘం కార్యకలాపాలు, పెన్షనర్ల సమస్యలు తదితర అంశాలపై చర్చ జరుగుతుంది. కావున పెన్షనర్లందరూ ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాల్సిందిగా కోరారు.

కృష్ణాష్టమి వేడుకల్లో ఎంఎల్ఎ

ప్రజాశక్తి-కావలి

కృష్ణాష్టమి సందర్భంగా కావలి పట్టణంలోని పాతూరులో బొంత శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో కావలి ఎంఎల్ఏ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీకృష్ణుని గ్రామోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కావలి రూరల్ మండలం అల్లిగుంటపాలెం గ్రామంలో జరిగిన పోలేరమ్మ తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో కావలి ఎంఎల్ఏ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శివరాత్రి రాత్రి పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలను స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు.

గ్రామ దేవతలకు పొంగళ్లు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని మర్రిపాడు, నన్నూరుపల్లి గ్రామాల్లో గ్రామదేవతలు అంకాలమ్మ, పోలేరమ్మలకు భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆదివారం పొంగళ్ళు పెట్టారు. గ్రామం నుండి ఊరేగింపుగా పొంగళ్ళు నెత్తిన పెట్టుకొని అమ్మవారి ఆలయానికి చేరుకొని పొంగళ్ళు పొంగించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు నైవేద్యంగా పెట్టారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలతో గ్రామాలు విరాజిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : అనుమసముద్రంపేట మండల పరిధిలోని ఎఎస్ పేటలో సమీపంలో చాకలి వీధి ఓ ఇంట్లో అద్దెకు ఉన్న శశికళ మహిళ కాళ్ళ చేతులు కోసుకొని ఆత్మహత్యాయత్నం పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. విషయం తెలిసిన వెంటనే స్థానికులు 108కు కాల్ చేసి, వెంటనే ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

సుందరయ్య స్ఫూర్తి అమూల్యం

ప్రజాశక్తి-కోవూరు

సుందరయ్య కృషి వల్లే రైతు, కూలీల ఉద్యమం పునాదులు బలపడ్డాయని, ఆయన స్ఫూర్తి అమూల్యం అని ఎపి వ్యకాసం జిల్లా అధ్యక్షులు వెంకమరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కోవూరు మండల 4వ మహాసభ ఆదివారం స్థానిక సిపిఎం సీతా పోలయ్య భవనంలో ఘనంగా నిర్వహించారు. విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులు, నిరుపేద ఉద్యమ స్ఫూర్తి ప్రదాత పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుందరయ్య కృషి వల్లే రైతు, కూలీల ఉద్యమం పునాదులు బలపడ్డాయని, ఉపాధి హామీ పథకం రూపకల్పన, చట్టబద్ధత కల్పించడంలో సిపిఎం కీలక పాత్ర పోషించిందన్నారు. పల్లె ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం అన్నారు. కూలీలకు ఉపాధి హామీ పనులు సరైన విధంగా లభించడం లేదన్నారు. పనిదినాలు పెంచాలని, వేతనాలు సమయానికి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ సరఫరాలో అవకతవకలు, పెరుగుతున్న జీవన వ్యయం, తక్కువ కూలి సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ పనుల్లో మహిళా కూలీలకు సమాన వేతనం కల్పించాలని తీర్మానించారు. కోవూరు మండలంలోని పల్లెలలో మద్యం దుకాణాల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేస్తూ వాటిని నిరోధించాలని నిర్ణయించారు. రుణబాధలతో ఇబ్బందులు పడుతున్న రైతులకు, అర్ధ రైతులుగా ఉన్న కూలీలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

మహాసభలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా విజయ్ కుమార్, కార్యదర్శిగా పెద్దభయ్యా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో పలు తీర్మానాలు ఆమోదించబడ్డాయి. వాటిలో ముఖ్యంగా : 1. ఉపాధి హామీ పనుల సంఖ్య 200 రోజులకు పెంచాలి. 2. కూలీలకు దినసరి వేతనం రూ.600వరకు పెంచాలి. 3.గ్రామాల్లో ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ పథకాలు లబ్ధిదారులకు త్వరగా అందించాలి. 4. పేదలకు ఉచిత వైద్య సేవలు, వృద్ధాప్య, వితంతు, వికలాంగ పింఛన్లు పెంచాలని తీర్మానం చేశారు. 5.వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత చట్టం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మహాసభలో వ్యకాసం నాయకులు జక్కా పెద్దభయ్యా, లీలమ్మ, కల్పన, రత్నమ్మ, కొమరగిరి శ్రీనయ్య, గోవర్ధన, తన్నీరు శివ, పాటూరు చాన్ భాషా, బుజ్జయ్య, శేషయ్య, రమేష్, అఫ్రోజ్, యెహ్హాన్, సురేష్, కాలేషా, సురేంద్ర, మణి, మూర్తి, విజయ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపి వ్యకాసం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు

మురుగును తొలగించండి సారూ..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక సచివాలయం, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్నో రోజుల నుంచి ఆ ప్రదేశంలో మురుగు నీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతుంది. దాంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. అటువైపు ఎంపిడిఒ, తహశీల్దారు కార్యాలయాలు, కస్తూర్బా గాంధీ విద్యాలయం, మోడల్ స్కూల్ పాఠశాల, గుండావారిపల్లి గ్రామానికి వెళ్తున్న ప్రజలకు, ఆ దారిన వెళ్ళిన సమయంలో తీవ్ర దుర్వాసన కలిగిస్తుంది. సమీప పోలీస్ స్టేషన్ సమీపంలో క్వార్టర్లలో నివసిస్తున్న పోలీస్ సిబ్బందికి సైతం దోమల బెడద తప్పడం లేదని, ఇదే విషయాన్ని ఆత్మకూరు డివిజన్ రెవెన్యూ అధికారి పావనికి సైతం ఇటీవల పత్రికా విలేకరుల తెలియజేశారు. కానీ పంచాయతీ పాలకులు నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తున్నా, కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ఎక్కడైనా మురికిని తొలగిస్తున్న తరుణంలో, ఈ ప్రదేశాన్ని పట్టించుకోకపోవడం చాలా దారుణంగా ఉందని గ్రామస్తులు, నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ విషయాన్ని గమనించి ఆ ప్రదేశాన్ని అక్కడ ఉన్న మురికి నీటిని, తొలగించాలని పత్రికాముఖంగా వేడుకుంటున్నారు.

మాట్లాడుతున్న ఎస్‌కె రెహానాబేగం

అంగన్‌వాడీలకిచ్చిన మాటను నిలబెట్టుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - ఉదయగిరి

అంగన్‌వాడీలకు ఎన్నికల హామీలలో టిడిపి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని సిఐటియు అంగన్‌వాడీ జిల్లా కార్యదర్శి రెహానా బేగం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సిఐటియు నాయకులు కోడె రమణయ్య అధ్యక్షతన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో ధర్నాల సమయంలో టిడిపి ప్రభుత్వం ఇచ్చిన జీతం హామీలను కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీలపై చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్ రజియా, ఎపి రైతు సంఘం అధ్యక్షులు కాకు వెంకటయ్య, సిఐటియు నాయకులు నాయబ్ రసూల్, మల్లెల వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మినీలు హాజరయ్యారు.

వ్యక్తిపై దాడి..

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని గణేశ్వరపురంలో వాటర్ ప్లాంట్ విషయంలో వ్యక్తిపై దాడి జరిగిన ఘటన చోటుచేసుకుంది. వివరాల మేరకు.. వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు నాగేశ్వర్ రెడ్డిని అదే గ్రామానికి చెందిన మాధవరెడ్డి నీరు బాగా ఫిల్టర్ చేసి ఇవ్వాలని కోరాడు. ఇద్దరి మధ్య మాటామాట పెరిగి వివాదానికి దారి తీసింది. ఈ తరుణంలో నాగేశ్వర్ రెడ్డి కుమారుడు భాస్కర్ రెడ్డి శర్వాణి ద్వారా సమాచారం ఇవ్వడంతో భాస్కర్ రెడ్డి అక్కడకు చేరుకొని మాధవరెడ్డికి భాస్కర్ రెడ్డికి ఘర్షణ జరిగింది. దానిని పక్కనే ఉన్న వీరేంద్ర సెల్ఫోన్లో చిత్రీకరించాడు. ఈతతంగమంతా శనివారం రాత్రి జరిగింది. ఇది ఇలా ఉండగా వీడియో చిత్రీకరణ చేశాడనే నెపంతో నాగేశ్వర్ రెడ్డి కుమారుడు భాస్కర్ రెడ్డి తన అనుచరులతో వీరేంద్రపై ఘర్షణకు దిగారు. ఈ ఘర్షణలో వీరేంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అదేవిధంగా నల్లబోతులవారిపల్లిలో కూడా ఇంటి స్థలం విషయమై వివాదం నెలకొంది. ఇసుకపల్లి గ్రామానికి చెందిన కొంతమంది నల్లబోతులవారి పల్లి గ్రామానికి చెందిన కొంతమంది మహిళలపై దాడి చేశారని ఆరోపించారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు టి వి వి ప్రసాద్

ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం : సిఐటియు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

బిజెపి ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయని సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ విమర్శించారు. తోటపల్లి గూడూరు మండలం సిఐటియు 4 వ మహాసభ ఆదివారం నరుకూరు జక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్‌కె మస్తానమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా టివివి పసాద్ హాజై మాట్లాడారు. కార్మిక వర్గ అభ్యున్నతి కోసం సిఐటియు పోరాడుతుందన్నారు.సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల పాలిట శాపంగా మారిన మోటర్ వాహన చట్టం జి ఓ నంబర్ 21 రద్దు చేయాలని, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక : - 27 మందితో సిఐటియు మండల కమిటీ ఎన్నికైంది. అధ్యక్షులుగా ఎస్కే మస్తానమ్మ, కార్యదర్శిగా మారుబోయిన రాజా, ట్రెజరర్‌గా మధుసూదనమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా ఈపూరు లక్ష్మయ్యను ఎన్నుకున్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ, రేణుకమ్మ, దేవసేనమ్మ, హేమ విజయమ్మ, స్కూల్ స్లిప్పర్స్ కామాక్షమ్మ, మల్లీశ్వరి, ఆటో యూనియన్ కార్యదర్శి ఆరని గోపి, ట్రెజరర్ శివ, దయాకర్, భాస్కర్, గణేష్, మనోహర్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు అన్నం పుట్టయ్య, వెంకట శేషయ్య,అడుగుపాడు రైల్వే కోర్స్ షెడ్ ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు శంకరయ్య, నాసిన గోపి, నాసిన హరీష్, ఎం వెంకట శేషయ్య ఉన్నారు.

తోట. వెంకటేశ్వర్లుకు సన్మానిస్తున్న దృశ్యం

తోట.వెంకటేశ్వర్లుకు సన్మానం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులుగా, టి.వి.ఎస్. ట్రస్ట్ చైర్మన్‌గా, యు.టి.ఎఫ్. సీనియర్ నాయకులుగా, కావలి రెడ్‌క్రాస్ లైఫ్ మెంబర్‌గా, అనేక స్వచ్ఛంద సేవా సంస్థలలో కావలి పట్టణ, పరిసర ప్రాంతాల్లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గానూ "ధర్మచక్రం" సినిమా ఆడియో పరిచయ, చంద్రన్న సేవారత్న పురస్కారోత్సవం" సందర్భంగా నెల్లూరు టౌన్ హాల్ (శ్రీ రావు బహదూర్ రేబాల లక్ష్మీ నర్సారెడ్డి పుర మందిరం)లో ధర్మచక్ర సినిమా దర్శక నిర్మాత అయిన పసుపులేటి. వెంకటరమణ తోట.వెంకటేశ్వర్లుకు మెమంటొ బహుకరించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్ని సంస్థలు ఉన్నా, వాటిలో సేవకునిగా ప్రజలకు సేవ చేయడమే తన ధర్మం అని, ఈ ధర్మం ఎల్లవేళలా కాపాడుకుంటానని మాటిస్తున్నానని అన్నారు. ఈరోజు ప్రత్యేకంగా తనను ఆహ్వానించి ఘనంగా సన్మానించిన ధర్మచక్రం సినిమా యూనిట్ సభ్యులకు ముఖ్యంగా దర్శక నిర్మాత పసుపులేటి. వెంకటరమణకు తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన్నారు. కార్యక్రమంలో ధర్మచక్రం సినిమా యూనిట్ సభ్యులు, ప్రేక్షకులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



మెరుగైన సేవలను రైతులకు అందించి రైతుల అభివృద్ధికి పాటుపడాలని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఆదివారం ఇందుకూరుపేటలోనే కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎంఎల్ఎ విచ్చేశారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా గండవరపు అమర్నాథ్ రెడ్డి డైరెక్టర్లుగా లత, కృష్ణ చైతన్యలు పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ అన్నిరంగాల ప్రజల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గడిచిన 14 నెలల పాలనలోనే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు పూర్తిగా అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. త్రిసభ్య కమిటీ చైర్మన్, డైరెక్టర్లు బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావెళ్ల వీరేంద్రచౌదరి, కోడూరు కమలాకర్ రెడ్డి, యువ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, మండల అధ్యక్షులు ఏకోళ్ళు పవన్ రెడ్డి, చెంచు కిషోర్ బాబు, దేవిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లిస్టును పరిశీలిస్తున్న ఎంఎల్‌సి పర్వతరెడ్డి

పెన్షన్లు తొలగించడం బాధాకరం

ప్రజాశక్తి-నెల్లూరు నగరం

అర్హత కలిగిన వికలాంగులకు పెన్షన్‌లను, కూటమి ప్రభుత్వం తొలగించడం బాధాకరమని, వికలాంగుల నాయకులు ఆవుల నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో ఆయన చర్చించినట్లు ఆదివారం ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన దివ్యాంగులకు పెన్షన్‌ను కావాలనే ప్రభుత్వం తొలగించిందని ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. వికలాంగుల పెన్షన్ తొలగింపు విషయంలో, కూటమి ప్రభుత్వం కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా వ్యవహరిస్తూ ఉందని విమర్శించారు. దివ్యాంగుల కడుపు కొడుతున్న చరిత్ర కూటమికే దక్కిందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు లక్షకు పైగా పెన్షన్లను తొలగించారని తెలిపారు. అలాగే దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇవ్వలేదని తెలిపారు. అనర్హత పేరుతో తొలగించిన వికలాంగుల పెన్షన్లను మరల ప్రభుత్వం పునరుద్ధరించాలని, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు.

కేన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 8వ వార్డులో నివాసం ఉండే జలదంకి శివకుమార్‌కు కేన్సర్ వ్యాధి వల్ల ఆర్థికంగా స్థోమత లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం 8వ వార్డులోని టిడిపి నాయకులు అమరా దృష్టికి తీసుకు రాగా అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్త తన మిత్రుల సహకారంతో ఆదివారం రోజున స్థానిక ఎవిఎస్ కళ్యాణ్ మండపంలో రూ.45 వేలు ఆర్థిక సహాయం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ వచ్చి, విషయం తెలుసుకుని రూ.5వేల ఆర్థికసాయం అందించారు. మొత్తం కలిపి శివకుమార్ కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం చేశారు. జలదంకి శివకుమార్‌కు ఆర్థిక సాయం చేసిన దాతలు తటవర్తి రమేష్ అమర వేదగిరి సుబ్బరా యుడుగుప్త మునగనూరి చిన్న తిరుపాలు బలసా ప్రసాద్, బొగ్గవరపు రవీంద్ర

ఆర్థిక సాయం చేస్తున్న దాతలు

ఛీదెళ్ల కిషోర్ గుప్తా చలువాది రవికిరణ్, జొన్నల గడ్డరాజశేఖర్, నల్లూరు మధు, రాజారమణయ్య, రాజాశ్రీనివాసులు, గునుపూడి సుదీర్, ఇన్నమూరి వెంకటసుబ్బారావు, పెట్టుగాని వెంకట సురేంద్ర, మద్దాలి రమేష్, ఏల్చూరి రవి, ఓలేటి గుప్తా, సాయికృష్ణ, మామిడి రామకృష్ణ, సోమిశెట్టి రామకృష్ణ, బొగ్గవరపుస్వామి, సాయం చేసిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని బాధితుడు శివకుమార్ తెలియజేశారు.

మహిళల అత్యాచారాలపై వైసిపి ఖండన

ప్రజాశక్తి-నెల్లూరు

కూటమి ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను ఖండిస్తూ వైసిపి మహిళా నాయకులతో కలిసి వైసిపి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీమతి కాకాణి పూజిత రెడ్డి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకాణి పూజిత రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో శాంతిభద్రతలకు ఎక్కడ ఆటంకం కలగలేదు. మహిళల మానప్రాణాలకి భద్రత ఉండేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎక్కడ చూసినా మహిళలకు ఆ భద్రత భావం కలుగుతుందన్నారు. స్కూళ్లలో గాని, గ్రామాల్లో గాని, పట్టణాల్లో గాని, హాస్పిటల్లో, ఉద్యోగం చేసుకునే ప్రదేశాలలో మహిళలకు భద్రత లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కంప్లైంట్ చేసినా, మహిళల సమస్యలను పట్టించుకునేందుకు పోలీసుల దగ్గర టైం లేదన్నారు. పోలీసులకు ఎంతసేపటికి కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేద్దామా.. ప్రసన్న కుమార్ రెడ్డిరిని అరెస్ట్ చేద్దామా.. లేకపోతే ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే వారిపై కేసులు పెడుదామా అనే ఆలోచన తప్ప శాంతిభద్రతలను కాపాడాలనే ఆలోచన రావడం లేదని తెలిపారు. కూటమి నేతలు మహిళల రక్షణ కోసం తీసుకుంటున్న చర్యల గురించి ఎక్కడైనా మాట్లాడగలుగుతున్నారా అని ప్రశ్నించారు. నెల్లూరులోని కూటమి నాయకులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విగ్ వేసుకున్నారా! వాళ్ళు డై వేసుకున్నారా! లేకపోతే వాళ్ళు ఏ బ్రాండ్ డై వేసుకున్నారు! అలాంటివి ముఖ్యం తప్ప రాష్ట్రంలో మహిళలకు జరుగుతున్న అత్యాచారాలపై మాట్లాడే వారు లేకపోయారని తెలిపారు. రాష్ట్రంలో పోలీసులు తీసుకుంటున్న రక్షణ చర్యలు వారిని హింసించే వారిని ఎలా శిక్షిస్తున్నారో చెప్పడం లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఒక ఎమ్మెల్యే నుంచి, టిడిపిలో పనిచేసే ఒక కార్యకర్తకు కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు. కూటమి పార్టీకి సంబంధించిన మహిళలే బయటికి వచ్చి తమపై ఆరాచకాలు జరుగుతున్నాయన్న పట్టించుకునేటువంటి నాథుడే లేదన్నారు. జగనన్న పరిపాలనలో ఆ దిశ యాప్ ద్వారా మహిళలకు ఆపద కలిగితే వెంటనే చర్యలు తీసుకునేవారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో దిశా యాప్‌ను కాపీ కొడుతూ, శక్తి యప్ తీసుకొనివచ్చారని, దాని వల్ల మహిళలకు ఉపయోగం లేదు, మహిళలకు రక్షణ కల్పించలేకపోతున్నారు. మహిళలపై ఎన్ని అగాయిత్యాలు జరుగుతున్నా గాని పట్టించుకునే అవకాశమే లేదన్నారు. సమావేశంలో జోనల్ మహిళా అధ్యక్షురాలు మొయిళ్ల గౌరీ, రాష్ట్ర అంగన్‌వాడీ విభాగం కార్యదర్శి వెంకట జ్యోతి, టి.పి.గూడూరు, పొదలకూరు మండల జెడ్‌పిటిసి ఎంబేటి శేషమ్మ, తెనాలి నిర్మలమ్మ, ముత్తుకూరు ఎంపిపి గండవరపు సుగుణమ్మ, పొదలకూరు ఎంపిటిసి లక్ష్మీ కళ్యాణి, అంగన్‌వాడీ విభాగం జిల్లా అధ్యక్షురాలు పాల లావణ్య, సర్వేపల్లి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సంధ్యారాణి, నెల్లూరు రూరల్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, నెల్లూరు సిటీ మహిళా అధ్యక్షురాలు ధనుజరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాకాణి పూజిత

దళితులపై దాడులను ఖండించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ తెల్ల గుంట గ్రామంలో హరిజనులపై జరిగిన దాడులను ఖండిస్తున్నామని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి జెఎసి గౌరవ అధ్యక్షులు జ్యోతి సోమశేఖర వరప్రసాద్ పేర్కొన్నారు. ఎస్‌సి ఎస్‌టి జెఎసి కమిటీ సమావేశాన్ని బత్తుల రవి ఆధ్వర్యంలో ఆదివారం బోగోలు అంబేద్కర్ విగ్రహం వద్ద జెఎసి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌సి, ఎస్‌టి, జెఎసి సభ్యులు కొప్పోలు రఘు, బత్తుల రవిచంద్ర, ఇల్లు సాల్మన్, జువ్వి గుంట బాబు మాట్లాడుతూ ఎస్‌సి ఎస్‌టి దళితులపై అగ్రకులాల నాయకులు దాడులు జరుపుతున్నారని, దానిపై ప్రభుత్వాలు స్పందన లేకపోవడం చాలా బాధాకరమని, ఓట్ల కోసం దళితులను అగ్రకులాల నాయకులు వాడుకుంటున్నారని తెలిపారు. అల్లూరులో మాల కులానికి యాదవ కులస్తులకు గొడవలు జరిగితే పోలీస్ వారు మాల కులస్తులను 48 గంటల్లో కేసు కట్టి కోర్టుకు హ్యాండవర్ చ్చేశారని తెలిపారు. బోగోలు మండలం తెల్లగుంట లో 40 మంది యాదవ కులస్తులు మూకు మ్ముడిగా దళితవాడలో ఆడవారిపై దౌర్జన్యం చేస్తే ఇంతవరకు కేసు పురోగతి సాధించకపోవడం రాజకీయ చేయడం ఎంతవరకు సబబు అని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలపై ఎక్కడైనా దాడులు జరిగితే ఐక్యంగా న్యాయం కోసం పోరాటం జరుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బుర్రి వెంకట్రావు, పర్రి గోపి, దమ్ము శ్రీరాములు, శ్రీహరి మిట్ట, దుగ్గిరాల వీరభట్లు, అశోక్, బత్తుల వెంకటేశ్వర్లు, ఎస్‌సి ఎస్‌టి జెఎసి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

డి.ఆర్. విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావు నగర్‌లోని తమ కార్యాలయంలో ఆదివారం డి.ఆర్ పేరుమీద 60 మంది నిరుపేద వృద్ధులకు రూ.60 వేలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు, రొక్కం రూ.60 పంపిణీ చేశారు. న్యూ అగర్వాల్ ఐ కేర్ సెంటర్ నేత్రవైద్యుడు బొబ్బాల మోహన్, సౌజన్య మోహన్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. బొబ్బాల మోహన్ మాట్లాడుతూ డి.ఆర్. గొప్పమానవతావాది అని, విద్యాప్రదాత అని, వారు సమాజానికి చేసిన సేవలు అమూల్యమన్నారు. డి.ఆర్. మార్గంలో కళాశాలలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వినయకుమార్ రెడ్డి, విద్యాధర కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలిపారు. తాను విశ్వోదయ పూర్వ విద్యార్థి అయినందుకు గర్వపడుతున్నానని, అవసరమైన ఈ వృద్ధులకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నెల్లూరు విజేత ఐ హాస్పిటల్‌లో చేయిస్తానన్నారు. సయ్యద్ మస్తాన్ జ్ఞాపకార్థం వారి కుమారుడు అన్వర్ వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డి.ఆర్. విశ్వోదయ సేవాసమితి చైర్ పర్సన్ దొడ్ల లక్ష్మీ, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సేవాసమితి సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, పి.బి. ఆర్ విట్స్ రామకృష్ణ, సయ్యద్ అన్వర్ పాల్గొన్నారు.